వాస్తవాలు పలుకు
DD9
వార్త
తెలుగు దినపత్రిక
TGTEL/26/A2635

## స్పీకర్‌ను దూషించిన కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలకు హైకోర్టు నోటీసులు

- తాతా మధు, నవీన్‌రెడ్డికి కౌంటర్ దాఖలుకు ఆదేశం
- నాంపల్లి కోర్టు ఉత్తర్వులను సవాల్ చేసిన పోలీసులు
- ఎమ్మెల్సీలను అరెస్టు చేయొద్దంటూ గతంలో నాంపల్లి కోర్టు ఆదేశాలు
- ఆ ఉత్తర్వులను కొట్టివేయాలని హైకోర్టులో పోలీసుల పిటిషన్
- స్పీకర్‌ను అసభ్య పదజాలంతో దూషించారని పీపీ వాదన
- పోలీసు అధికారులపై దాడి చేశారని ఆరోపణ
- ప్రభుత్వ తరపున వాదనలు వినిపించిన పీపీ నాగేశ్వరరావు
- ఎమ్మెల్సీల వాదనలు తెలుసుకునేందుకు నోటీసులు

2



### భారత్–న్యూజిలాండ్ ఎఫ్‌టీఏ.. అక్టోబర్ 20 నుంచి అమలు

- దసరా రోజు నుంచి అమల్లోకి రానున్న స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం
- ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులకు ఊతం
- భారత ఉత్పత్తులపై న్యూజిలాండ్‌లో సుంకాల తొలగింపు
- 15 ఏళ్లలో భారత్‌లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు అవకాశం
- న్యూజిలాండ్ సాంకేతికతతో భారత వ్యవసాయానికి ప్రయోజనం

2

హైదరాబాద్ | సంపుటి: 06 | సంచిక: 131 | 22-09-2026 | మంగళవారం | పేజీలు: 10 | వెల: 3/-



# మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ కు ఎదురుదెబ్బ

- ఎట్టకేలకు కథ కిచెన్ ఎదురుగా ప్రధాన రహదారి వెంబడి ప్రారంభానికి సిద్ధమైన ఎనిమిది అక్రమ షెడ్ల పై చర్యలు
- నోటీసుల్లో పూర్తయ్యి ప్రారంభానికి నోచుకోని కథ కిచెన్ వెనుక భారీ షెడ్డు(ఫంక్షన్ హాల్)
- కథ వెనుక కథ శీర్షికలతో భారీ షెడ్డుకు బ్రేకులు
- గతంలో అక్రమ భారీ షెడ్డు పై జిల్లా బాస్ సీరియస్
- పూర్తయ్యి ఏడాది అయినా ప్రారంభానికి నోచుకోని వైనం

- అక్రమనిర్మాణాలకు అధికారులు బ్రేక్
- అక్రమ షెడ్లు కూల్చివేతకు రంగం సిద్ధం

తూంకుంటలో మాజీ సర్పంచ్, అధికార పార్టీ నాయకుడు ఎద్దు నాగేష్ చుట్టూ వివాదాలు ముదురుతున్నాయి. 'కథ' కిచెన్ ఎదురుగా అక్రమ షెడ్ల నిర్మాణం వ్యవహారంలో టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలకు సిద్ధమవుతున్నారన్న సమాచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే భూ వ్యవహారాలు, నిర్మాణాలపై ఆయనపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో తాజా పరిణామం మరింత రాజకీయ, స్థానిక ప్రాధాన్యం సంతరించుకుంది. సొంత అనుచరులు, స్థానికుల నుంచే విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో నాగేష్ వ్యవహారంపై పార్టీ పెద్దల దృష్టి పడినట్లు సమాచారం. అయితే ఈ ఆరోపణలను సంబంధిత వ్యక్తుల అధికారిక స్పందనతో నిర్ధారించాల్సి ఉంది.

..మిగతా 3లో



### అయోధ్య రామాలయంలో 105 సార్లు విరాళాల చోరీ

- సుప్రీంకోర్టుకు దర్యాప్తు వివరాలు వెల్లడించిన సిట్
- చోరీ దృశ్యాలు సీసీటీవీలో రికార్డైనట్లు వెల్లడి
- ఘటనలకు బాధ్యులైన వారిని గుర్తించినట్లు సమాచారం
- ఇప్పటివరకు 105 చోరీ ఘటనలు గుర్తించిన దర్యాప్తు సంస్థ
- కేసులో ఆధారాలను కోర్టుకు సమర్పించిన అధికారులు
- దర్యాప్తు త్వరలో పూర్తి చేస్తామని సొలిసిటర్ జనరల్ వెల్లడి
- సెప్టెంబర్ 25లోపు ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని ప్రకటన
- అరెస్టులు, ఆధారాలపై సిట్‌ను ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- దర్యాప్తు వివరాల కాపీలు ఇవ్వాలన్న పిటిషనర్ల అభ్యర్థన తిరస్కరణ
- చోరీ కేసు నేపథ్యంలో ట్రస్టులో పరిపాలనా మార్పులు

**అయోధ్య, (డీడీ9 వార్త):**
అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ కేసు దర్యాప్తులో 105 ఘటనలను గుర్తించినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ చోరీలకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో నమోదయ్యాయని, ఘటనలకు పాల్పడిన వారిని గుర్తించినట్లు వెల్లడించింది. కేసుపై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.
సిట్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఇప్పటివరకు దర్యాప్తులో గుర్తించిన మిగతా 2లో..

## ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు

- గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- అర్హులందరికీ ఇళ్లు వచ్చే వరకు పథకం కొనసాగింపు
- విడతల వారీగా ఇళ్ల నిర్మాణం చేపడతామని వెల్లడి
- రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్లకు శంకుస్థాపన
- లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు పత్రాల పంపిణీ
- వచ్చే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో టవర్ల పనులు ప్రారంభం
- ఎల్3 కేటగిరీపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- బేస్‌మెంట్ పూర్తయిన ఎల్3 ఇళ్లకు నిధులు
- నిర్మాణం ప్రారంభించని అనర్హుల ఇళ్ల కేటాయింపులు రద్దు



**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందే వరకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విడతల వారీగా కొనసాగిస్తామని చెప్పారు. హైదరాబాద్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాయదుర్గంలో మల్కంచెరువు వెనుక 2.85 ఎకరాల్లో నిర్మించనున్న ఇందిరమ్మ టవర్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు పత్రాలను అందజేశారు.పేదల కోసం నగరంలోని ప్రధాన ప్రాంతాల్లోనే ఇందిరమ్మ టవర్లను నిర్మిస్తున్నామని మిగతా 2లో..

## బీఆర్ఎస్ వల్లే జూరాల ఆయకట్టు ఎండుతోంది

- జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదు
- 20 టీఎంసీల గట్టు రిజర్వాయర్ నిర్మిస్తామన్న కేసీఆర్ హామీ ఏమైంది?
- జూరాల, భీమా ఆయకట్టుకు సింగోటం నుంచి నీళ్లు తెస్తామన్నారని వెల్లడి
- రిజర్వాయర్లు నిర్మించకపోవడం వల్లే నీటిని నిల్వ చేసుకోలేకపోతున్నామని వ్యాఖ్య
- పాలమూరు జిల్లాను ఎండబెట్టే ప్రయత్నం చేశారని ఆరోపణ
- గతంలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 30 శాతానికి మించలేదని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటా 43 శాతం వరకు ఉందని వెల్లడి
- నీటి కేటాయింపుల్లో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు రూ.15 టీఎంసీల సామర్థ్యంతో నిధులు



**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
జూరాల ఆయకట్టుకు నీటిని అందించలేని పరిస్థితికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మిగతా 2లో..



## మోడల్ గా గ్రామపంచాయతీలు

- గ్రామాల అవసరాలకు అనుగుణంగా పనులకు ప్రాధాన్యం
- ఈ ఏడాది వచ్చే నిధులపై గ్రామసభల్లో చర్చ
- ఉపాధి హామీ కింద రూ.6,700 కోట్ల వ్యయం
- ప్రతి గ్రామంలో సగటున రూ.50 లక్షల పనులకు ప్రణాళిక
- పని కోరిన ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాలని ఆదేశం
- ఉపాధితోపాటు సామాజిక ఆస్తుల కల్పనకు ప్రాధాన్యం
- జలసిరి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచన
- జిల్లాల వారీగా అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు
- క్షేత్రస్థాయిలో పర్యటించాలని అధికారులకు ఆదేశం

**పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క**

**గ్రామసభల్లో అభివృద్ధి ప్రణాళికలపై తీర్మానాలు చేయాలి**

**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దేలా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 2న నిర్వహించనున్న గ్రామసభల్లో ఈ ఏడాది చేపట్టాల్సిన పనులపై కార్యాచరణ ప్రణాళికను ప్రవేశపెట్టి తీర్మానాలు చేయాలని సూచించారు. గ్రామాల అవసరాలు, అందుబాటులో ఉన్న నిధులను పరిగణనలోకి తీసుకుని పనులకు ప్రాధాన్య క్రమం నిర్ణయించాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం మంత్రి సీతక్క ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. స్పెషల్ సీఎస్ దానకిషోర్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. అక్టోబర్ 2న జరగనున్న గ్రామసభలు, ఈ ఏడాది గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షించారు.

**గ్రామాల్లో రూ.50 లక్షల పనులకు ప్రణాళిక**
ఈ ఏడాది పంచాయతీలకు వచ్చే అన్ని నిధులపై గ్రామసభల్లో చర్చించాలని సీతక్క సూచించారు. ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో రూ.6,700 కోట్లను ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో సగటున రూ.50 లక్షల విలువైన పనులు చేపట్టేలా ప్రణాళిక మిగతా 2లో..

## తెలంగాణ ఉద్యమ కుటుంబాలకు రూ.15 లక్షల ఆర్థిక సాయం

- మండల రాజు కుటుంబానికి రూ.5 లక్షలు మంజూరు
- తెలంగాణ ఉద్యమ సమయంలో రాజు అదృశ్యం
- వృద్ధ తల్లిదండ్రుల పరిస్థితిపై ఎమ్మెల్యే విజ్ఞప్తి
- మానవతా దృక్పథంతో సాయం చేయాలని సీఎం ఆదేశం
- కేదారి దంపతుల కుటుంబానికి రూ.10 లక్షలు
- సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం
- ఉద్యమ సమయంలో ఉచితంగా భోజనం, టిఫిన్లు, టీలు అందించిన దంపతులు
- కుటుంబ సభ్యులకు సాయం అందించాలని హనుమకొండ కలెక్టర్‌కు ఆదేశం



**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
తెలంగాణ ఉద్యమ సమయంలో అదృశ్యమైన మండల రాజు కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొర్లవీడు గ్రామానికి చెందిన మండల సమ్మిరెడ్డికి ఈ సాయం మంజూరు చేయాలని సూచించారు.
భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేసిన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారు. మండల రాజు 2013 జూన్ 20న ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో అదృశ్యమయ్యారు. ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న రాజును పోలీసులు అరెస్టు చేసి చర్లపల్లి కేంద్ర కారాగారంలో నిర్బంధించారని ఎమ్మెల్యే తన లేఖలో పేర్కొన్నారు. ఆ తర్వాత ఆయన అదృశ్యమయ్యారని తెలిపారు.
మండల రాజు తన వృద్ధ తల్లిదండ్రులకు ఏకైక కుమారుడని ఎమ్మెల్యే వివరించారు. ప్రస్తుతం వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జీవనోపాధికి మిగతా 2లో..

# మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ కు ఎదురుదెబ్బ



## అక్రమనిర్మాణాలకు అధికారులు బ్రేక్

- అక్రమ షెడ్లు కూల్చివేతకు రంగం సిద్ధం
- ఎట్టకేలకు కథ కిచెన్ ఎదురుగా ప్రధాన రహదారి వెంబడి ప్రారంభానికి సిద్ధమైన ఎనిమిది అక్రమ షెడ్ల పై చర్యలు
- నోటీసుల్లో పూర్తయ్యి ప్రారంభానికి నోచుకోని కథ కిచెన్ వెనుక భారీ షెడ్డు(ఫంక్షన్ హాల్)
- కథ వెనుక కథ శీర్షికలతో భారీ షెడ్డుకు బ్రేకులు
- గతంలో అక్రమ భారీ షెడ్డు పై జిల్లా బాస్ సీరియస్
- పూర్తయ్యి ఏడాది అయినా ప్రారంభానికి నోచుకోని వైనం



అధికార పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ అరాచకాలకు బ్రేక్ పడనుందా.... గత కొన్ని రోజులుగా తూంకుంట కథ కిచెన్ ఎదురుగా ఉన్నటువంటి భూమి వ్యవహారం ,అందులోని అక్రమ షెడ్ల వ్యవహారం విషయం ఎద్దు నాగేష్ కి చెడ్డ పేరు తీసుకువచ్చిందనే చెప్పాలి. ఏ నోట చూసిన ఈ మాటే వినపడడంతో ఎద్దు నాగేష్ పై తాజా సంఘటన వ్యవహారం స్థానికుల్లో పెద్ద చర్చకు దారితీసినట్లుగా తెలుస్తుంది.డిడి9 వార్త సంధిస్తున్న వరుస కథనాలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపచేసే విధంగా ఉండడంతో అవును కదా....నిజమే కదా....అనే భావన తమ సొంత అనుచరులు బంధువుల్లో సైతం కలిగిందని చెబుతున్నారు స్థానికులు.అలాంటిది భయట వారు నాగేష్ ప్రత్యర్థులు ఏ స్థాయిలో మండి పడుతున్నారో తాజా సంఘటనల ద్వారా తెలుసుకోవచ్చు. తూంకుంట కథ కిచెన్ ఎదురుగా నిర్మిస్తున్న అక్రమ షెడ్ల వ్యవహారంలో ఎద్దు నాగేష్ కు భారీ ఎదురెబ్బ తగిలింది అనుకోవాలి.ఇన్నాళ్ళ నుండి సొంత ప్రాంతంలో ప్రత్యర్థులకు సైతం ఈర్ష పుట్టేలా చేసిన సెటిల్మెంట్ లు,ఆక్రమిత భూముల వ్యవహారం,అక్రమ నిర్మాణాల మాటున నిలబడి పొందిన అనుమతి పత్రాలు ఎన్నో మరెన్నో వాటి గురుంచి కథలు కథలుగా చెప్పుకుంటున్నారు స్థానికులు. ఏ పనైనా వెనుక ఉండి అధికారుల బలహీనతలు తెలుసుకుని వారికి కావాల్సింది సమర్పించి అనుమతులు పొందడంలో సిద్ధ హస్తుడుగా పేరు తెచ్చుకున్న నాగేష్,ఎన్నో భూ సెటిల్మెంట్ లో సైతం ముందుండి నడిపించిన వ్యక్తి గా ప్రావీణ్యం పొంది,అనతి కాలంలోనే అగ్ర ధనికుల్లో ఒకరిగా నిలిచారనే విమర్శలు మండల వ్యాప్తంగా చక్కర్లు కొడుతున్నాయి.అలాంటి వ్యక్తి సొంత గ్రామంలో తన సొంత భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న ఎనిమిది షెడ్లను కూల్చివేసేందుకు కీసర టౌన్ ప్లానింగ్ అధికారులు రంగం సిద్ధం చేయడంతో ఎద్దు నాగేష్ లెక్కలు పూర్తిగా తరుమరయ్యాయని తెలుస్తోంది. మండలంలో ఉన్న ఎన్నో సెటిల్మెంట్ లు అక్రమాలను అవలీలగా సక్రమం చేసిన ఘనుడు చివరకు సొంత భూమిలో అక్రమ వ్యవహారంగా స్థానికంగా షెడ్లు వైఖరి పై ఆయన సొంత గ్రామంలోనే వ్యతిరేకత మొదలైంది అని తన ప్రధాన అనుచరులే అతనికి వ్యతిరేకంగా ఆరోపణలు చేయడం గమనార్హం.ఎద్దు నాగేష్ చేస్తున్న పనులు నచ్చక,ఆయన చేస్తున్న అక్రమాల పై విసుగు చెంది వారికి దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్న సొంత అనుచరులు బంధువుల పై నాగేష్ ఏదో ఒక రూపంలో సమస్యలు తెచ్చి పెట్టి చిక్కుల్లో పడేస్తున్నారని విమర్శలు ఉన్నాయి.అంతే కాకుండా తాను చెప్పిన మాట వినని వారిపై కక్ష సాధింపు చర్యలు తీసుకొని వారి పై తమకు అనుకూలంగా ఉన్న వార్త పత్రిక విలేకరులను అడ్డు పెట్టుకుని బెదిరింపులకు సైతం దిగారనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి.చేసినదంతా చేసి ఏమీ తెలియనట్టుగా బాధితుల వైపు నిలబడినట్లుగా గా అక్కడ పరిస్థితిని సృష్టిస్తారని చాలా దగ్గర మ ను షు లే ఆరోపించడం గమనార్హం. సొం త వా రే ఆ య న పై పరో క్షంగా విమర్శలు చేస్తూ పిర్యాదులు సైతం ఇస్తున్నట్లు సమాచారం.సొంత పార్టీ హయాం లోనే ఎద్దు నాగేష్ కు ఎదురుదెబ్బ తగలడం సొంత పార్టీ లోనే అసంతృప్తి వ్యక్తం అవ్వడం.ఎద్దు నాగేష్ వ్యవహారం పార్టీ పెద్దలకు తెలియడం తో పార్టీ నేతలు గుర్రు మని ఉన్నారని సమాచారం ఏది ఏమైనా ఎద్దు నాగేష్ కు గడ్డు కాలం వచ్చిందనే చెప్పాలి.

ఇన్నాళ్లుగా విధులు నిర్వహించిన టౌన్ ప్లానింగ్ అధికారులు పనులు చేయడం,చర్యలు తీసుకోవడంలో కంటే లాలూచీ పడడంలోనే సిద్ధహస్తులుగా పేరు సంపాదించుకున్నారని, కథ కిచెన్ వెనుకాల అధికారులు

క్రమం గా

సాక్షిగా పూర్తయిన భారీ షెడ్డు ని చూస్తే అర్థమవుతుంది అక్రమ భారీ షెడ్డు నిర్మాణం వెనుక అప్పటి టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ ఉన్నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో మొదట నాలా ను ఆక్రమించారని ప్రభుత్వ స్థలంలో నిర్మించారని కూల్చివేసిన షెడ్డు,అక్రమదారులు అడిగినంత ఇచ్చారని అందుకే ఆ తరువాత సక్రమం అయినట్టుగా పరోక్ష మద్దతు అక్రమ నిర్మాణదారులకు ఇచ్చి షెడ్డు పూర్తి చేయడంలో కీలక పాత్ర పోషించడు అనడానికి అక్రమ షెడ్డే సా

ని లి చిం ది . అని అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.చివరగా జిల్లా కలెక్టర్ సీరియస్ అవడంతో డి సి వసంత షెడ్డు ప్రారంభానికి బ్రేకులు వేశారు. దీంతో ఏడాది గడుస్తున్నా ఆ షెడ్డు (ఫంక్షన్ హాల్)ప్రారంభానికి నోచుకోలేదు.ఏ రోజు అప్పటి టౌన్ ప్లానింగ్ అధికారులు పిర్యాదు కు సరైన చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపించి కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన సంఘటనలు చాలానే ఉన్నాయి.అలాంటిది జాయిన్ అయిన వారం రోజుల్లో మాజీ సర్పంచ్ కథ కిచెన్ ఎదురుగా ఎనిమిది అక్రమ షెడ్డు నిర్మాణాలను,కథ కిచెన్ వెనుక భారీ షెడ్డు(ఫంక్షన్ హాల్) ను కూల్చేందుకు రంగం సిద్ధం చేయడంతో టౌన్ ప్లానింగ్ అధికారులులపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు

**అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకుంటాం**
**కథ కిచెన్ దగ్గర షెడ్లు కూల్చివేయడం ఖాయం**

**-టిపిఓ మేఘన**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్ తూంకుంటలో కథ కిచెన్ ఎదురుగా ఉన్న ఎనిమిది షెడ్లు, అదే కథ కిచెన్ వెనుకాల భారీ షెడ్డు (ఫంక్షన్ హాల్) అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలకు సిద్ధమయ్యారని తెలుస్తోంది,నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్థున్న అక్రమ షెడ్లను కూల్చివేసేందుకు కంకణం కట్టుకున్నట్లు అర్ధంవుతోంది. కీసర టౌన్ ప్లానింగ్ అధికారి మేఘన ను డిడి9 వార్త వివరణ కోరగా చర్యలకు తీసుకునేందుకు వెనుకాడబోమని అక్రమ షెడ్డులు పై తొలుత నోటీస్ లు జారీ చేసే తదుపరి కూల్చివేస్తామని తెలిపారు.




